"సరిగ్గా రాత్రి పన్నెండు గంటలకి నీకోసం వీధి చివర్న లైటు స్తంభం దగ్గర నిలబడి ఉంటాను. నిజంగా నీ జీవితం మలుపు తిరగాలంటే- అది ఈ రాత్రే సాధ్యం!

ఎదురుచూస్తూ....

నీ

రోహిణీ"

దూరంగా "ఠాణా"లో పన్నెండు గంటలు మ్రోగిస్తున్నాడు "సెంట్రీ". భానుమతి ఉలిక్కిపడి మంచంమీద లేచి కూర్చుంది. మధ్యాహ్నం పూలమ్మే పిల్లద్వారా రోహిణీకుమార్ పంపించిన ఉత్తరంలో వివాక్యాలు పదే పదే మనసులో మెదుల్తుంటే- కంటికి నిద్ర కరువయింది. చుక్కల్ని లెక్కిస్తూ, గత జీవితాన్ని నెమరువేస్తుండిపోయింది ఇంతసేపూ.

ఇది తన జీవితంలో మంచి మలుపేనా?

రోహిణీకుమార్ని తను మనసారా నమ్మింది.

దాన్నే ప్రేమంటారేమో తనకితెలియదు.

అతను మాత్రం ప్రేమనే మాట వాడని సందర్భం అరుదు!

"ఇంత ప్రేమున్న వాడివి నేరుగా మా ఇంటికి వచ్చి మా నాన్నగారితో మాట్లాడి పెళ్ళి చేసుకోవచ్చుగా?" అనడిగిందో మాటు అమాయకంగా.

నవ్వేడతను.

"ప్రేమ చాలా విచిత్రమైంది భానూ! నీదగ్గర గంగాఝురిలా ప్రవహించే నా ప్రేమవాహిని మీనాన్న దగ్గర కెళ్ళగానే ఒక్కమాటు ఆగిపోతుంది...."

"ఎందుకని?"

"అదంతే! ఆయన ముదురు మొహం- రంగులు వెలిసిన చిత్రంలాంటి శరీరం, నీపేరెత్తగానే భ్రుకుటి బిగించి అనుమానంగా చూసేకళ్ళు! ఏమాత్రం నోరుజారినా చీల్చిచెండాడేలా వాడిగా గుచ్చుకునే చూపులు-వీటిబాధ-ఆడదానివి- నీకేంతెలుసు అనుభవించేవాడివి నాకుతెలుసు...."

"పోనీ, నేను చెబుతాను...."

మళ్ళీ నవ్వేడు.

"నువ్వు సినిమాలు, నవలల కాలక్షేపం ఎక్కువ చెయ్యవా?"

"ఏం?"

"వాటిల్లో నీలాంటి అమాయకుల కష్టాల గురించి స్పష్టంగా ఉంటుందే!"

"కష్టాలా?"

"అవును మరి! నాన్నా-నేను ఫలానా రోహిణీకుమార్ అనే నిరుద్యోగ పట్టభద్రుడుని ప్రేమించాను. పెళ్ళి చెయ్యమనగానే వెంటనే పాతసామాను కొట్లోనో,






ళ్ళీ గదిలోకి వెళ్లి తలుపులుమూసి తాళం వేసి, రామదాసుకి తిండిపెట్టినట్లు కిటికీ లోంచి అందిస్తారు...."

"ఛ....మా నాన్న అలాంటివాడు కాదు."

"అని నువ్వనుకుంటున్నావ్.... కావాలంటే చిన్న ప్రయోగం చేసి చూడు...."

"ఏమిటది?"

ం ం ం

"ఏమిటమ్మా అదోలా ఉన్నావ్?"

"నా ఫ్రెండు నాన్న...."

"ఊఁ.... మీ ఫ్రెండు కేమయింది."

"వాళ్ళ నాన్న గదిలో పడేసి తాళం వేసాడు...."

"ఏం.... ఎవరితోనన్నా చెడుగా తిరుగుతోందా?"

"అది అనుమానం ఆయనకి.."

"నిప్పులేకుండా పొగ వస్తుందా? అసలు ఆడ పిల్లల్ని చదివించడమే బుద్ధి తక్కువ. దానికి తోడు పులిమీద పుట్రలా వాళ్ళకు పెడ బుద్ధులు పుట్టాయని తెలిసాక కాళ్ళు విరగ్గొట్టి మూల కూర్చో బెట్టాల్సిందే.. ఏమీ జాలిపడ కూడదు...."

ం ం ం

"ఒప్పుకున్నాను. నీ మాట నిజమే!"

"వెరీగుడ్! ఇప్పుడు నా దారికి వస్తున్నావ్, ఈ సృష్టిలో అన్నీ ప్రకృతి సహజంగానే జరుగుతున్నా, ఒక్క మానవుడు మాత్రం అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నాడు...."

"ఏ విషయంలో?"

"అన్ని విషయాల్లోను! ఉదాహరణకి పక్షుల్ని చూడు. రెక్కలు వచ్చే వరకే పిల్లల్ని రక్షించి సాకుతాయి. ఆ తర్వాత అవి వినీలాకాశంలోకి తమ భవిష్యత్తుని నిర్మించుకునేందుకు ఎగిరి పోతాయి. కానీ, మనం అలా కాదే! ఎన్నెన్ని సంకెళ్ళు.... ఎన్నెన్ని అడ్డంకులు.... కులాలు, మతాలు, ధనికులు, బీదవాళ్ళు, అందగాళ్ళు, కురూపులు.... అన్నీ హెచ్చు తగ్గులే.... అన్నీ ఎగుడు దిగుళ్ళే.... చెప్పు.... ఎలా బాగు పడతాం మనం?"

భానుమతి ఆలోచనలో పడిపోయింది.

"ఉదాహరణకి నువ్వే ఉన్నావ్. మీ నాన్నకి నువ్వొకత్తివే ఆడపిల్లవి. మీ అన్నయ్య, భార్య చేతిలో కీలుబొమ్మ. నీ పెళ్ళి గురించి ఏమీ పట్టించుకోడు. పోనీ ఒకడు కాకపోతే మరొకడు అనుకుందామంటే—ఉన్నది ఒక్కడే అన్నయ్య...." పోనీ, మీ నాన్న ఏమన్నా తొందరపడతాడా అంటే— ఆయన చూసేవన్నీ ఐ.ఏ.ఎస్. సంబంధాలే! ఎవరో కవిగారన్నట్లు లేడిని తీసుకెళ్ళి ఏనుగుకి పెళ్ళి చేసినట్లుంటుంది. ఆ సంబంధాలు కుదిరేవి కాదు.... అలాగని ఆయన నీ గురించి నిర్లక్ష్యం చేసినట్లూ కాదు. నీకు పెళ్ళయి వెళ్ళిపోతే, నీ ఆసరా కూడా దూరమయితే, ఈ ముసలి తనంలో ఆయనెలా బ్రతుకుతాడూ పాపం! అందుకని నొప్పింపక తానొవ్వక పద్య పాఠాన్ని ఆశ్రయించాడు...."

అడపా దడపా భానుమతి చెప్పుకున్న సొంత బాధల నుండే తను గ్రహించిన విషయాలను "వాక్సిన్"లా మళ్ళీ ఆమె మీదనే ప్రయోగించాడు. అవి ఆమె మీద బాగానే పని చేసినట్లు ముఖకవళికలే చెప్పాయి.




"ఇప్పుడు నన్నేం చెయ్యమ ౦ావ్ రోహిణీ?"

"అలా అడిగావు బావుంది. లవ్‌బ ్రలా ఎగిరిపోదా...."

"అమ్మో! లేచిపోవడమా?" ౕ డెల మీద చెయ్యేసుకుంది భయంగా.

నవ్వేడు.

లోకం దృష్టిలో దాని పేరదే, కా పుగ దృష్టిలో మాత్రం– స్వప్నలోకాల అ ంం కేసి అలసటలేని రెక్కలు విసుర గా, తేలిపోతూ ఎగిరి పోవటం...."

"కానీ రోహిణీ! నాకంత ధైర్యం లేదనిపిస్తోంది. చిన్నప్పట్నుంచీ ్నో కష్టాలకోర్చి పెంచి పెద్ద చేసిన తల్లి దండ్రుల్ని వదిలేసి...."

"అందుకే మనకన్నా పక్షులు యమన్నాను! పిచ్చి భానూ.... రేపు నం ఎంతో గొప్పవాళ్ళమయి తిరిగివస్తే ళ్ళ ఆశ్చర్యంతో బిగుసుకుపోతారు.... అ డు నీ కెంత గర్వంగా ఉంటుందో తెలు ?"

"ఏమిటో రోహిణీ- నేనేమీ నిర్ణం ంచుకోలేకపోతున్నాను.... నాకేదో భయ ంగా వుంది...."

"పిరికితనం అదృష్టాన్ని పోగొట్ట ం టుంది. వృథా ఆలోచనలతో బుర్ర వెడ గొట్టుకోకు, నేను అన్ని ఏర్పాట్లూ చేస ని నీకు కబురందిస్తాను.... వెంటనే వచ్చె ."

ం ం ం

తలుపు శబ్దం కాకుండా మూసి, లో కడుగు బెట్టింది భానుమతి. వీధిలో ం పైగా చీకటి. దూరంగా ఉన్న వీధి "ట ౦ట్ లైట్" వెలుగుతూ ఆరుతోంది. చీకటి చివర్న, అస్థిరంగా ఉన్న ఆ కాం చూస్తు కొద్ది క్షణాలు అలాగే సాలోచన ఐబడి పోయింది భానుమతి.

అవతల వీధిలో అదే పని కుక్క మొరుగుతోంది-

తాత్సారం చేయటం యిష్టంలే అడుగు ముందుకి వేసింది.

కొద్ది గజాలు వెళ్ళాక-

"సావిత్రీ...." అనే పిలుపు ంపించి గుండె ఝల్లుమంది. పిలిచింది ంతు గనక ధైర్యం తెచ్చుకుని "నేను త్రిని కాదు...." అంది ఎలా గో ంతు పెగల్చుకుని.

ఆమె చురుగ్గా సమీపానికి చీక ట్లోనే తేరపారచూసి "ఏ కంపె నీది" అంది చనువుగా.

"కంపెనీనా?" తెల్లబోయింది.

"కొత్త పిల్లవా?" మీద ్యేసి అడిగింది.

కంపరంగా తోచి చెయ్యి గిస్తూ "మీ రెవరో నాకు తెలియదు. నేన అర్జంటుగా వెళ్ళాలి" అని పోబోయింది చెయ్యి పట్టుకునిఆపుతూ "నిజంగా నువ్వు ంపెనీ పిల్లవి కాదా?" అని నిలేసిం ఆశ్చ ర్యంగా.

"మీరనేదేమిటో నాకర్థం కావట ేదు. నన్ను దయచేసి పోనీయండి. అవ ల ఒక మనిషిని కలుసుకోవాలి. ప్లీజ్ మీక దణ్ణం పెడతాను...." చేతులు జోడించింది

"ఎవరా మనిషి? నిజం చెబ వది లేస్తాను...."

"నా ఫ్రెండు...."

"అంటే మగాడేనా?"

"అవును...."

"ఎక్కడికి వెళదామన్నాడు?"

"ఏదో ఊరు...."

" వాడు నిన్ను ఊరుకు తీసుకెళ్ళడు. నీ జీవితానికి ఉరితాడు బిగించి ఏ వ్యభిచారపు కొంపకో అమ్మేస్తాడు...."

"మీకెలా తెలుసు?" వణికిపోతు అ గింది. అంతలో– చీకటిలోంచి "సర జినీ!" మరో ఆడగొంతు వినిపించింది,

"రా సావిత్రీ" అని బదులు పలికిం ఆ అమ్మాయి వచ్చి కలిసింది.

"నీతో ఎవరు?"

"ఇంకెవరు? మనలాంటి మ పిచ్చిది...."

"ఏ కంపెనీ?"

"ఇంకా ఆ కర్మ పట్టలా! ప్రియు రమ్మన్నాట్ట ఊరెళదామని.... చీకటి బయల్దేరింది పాపం...."

"ఓహో! అభిసారిక న్న మాట... నవ్వింది సావిత్రి.

"మీరిద్దరూ ఎవరూ?" వణుకుతు గొంతుతో అడిగింది భానుమతి.

"భయపడకు! మేం దెయ్యాలం, పి చాల్లూ కాము. నీలాంటి మనుషులమే నీలాగే గుడ్డిగా మోసగాళ్ళ మాటనమ్మి యీ గతికి వచ్చాం. ఇక్కరం వ్యభిచార కొంపలో యిరుక్కుని మగ్గుతున్నాం....

"నా కివన్నీ తెలియవండీ! మీకు దణ్ణం పెడుతున్నాను. ఇంకెప్పుడూ యిలాం తప్పుడు పని చెయ్యనండి...."

"రేపు నీ ప్రియుడు కనిపించి ఎందు కాలేదంటే ఏంచెబుతావ్?"

"ఏం చెప్పను?"

"ఎడంకాలు చెప్పుతీసుకుని. దెబ్బ రెండు పళ్ళు చొప్పున రాల గొట్టు.. తెల్సిందా? పద.... మీ యింటి దాకా వచ్చి దిగపెడతాం.... పద సావిత్రీ! ఆ తర్వాత కంపెనీకి వెళదాం...."

"పద...."